సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

| సంపుటి : 02 | సంచిక : 83 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | బుధవారం | 15.07.2025 |
|---|---|---|---|---|



## బల్క్ డ్రగ్స్ రాజధానిగా

# హైదరాబాద్

- 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, మన చౌరాస్తా :**

ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్ రూపుదిద్దుకుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 'జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకే గుర్తింపును తీసుకొచ్చాయి. దేశంలోని వ్యాక్సిన్ల ఉత్పత్తిలో 33 శాతం కేవలం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నాం. ప్రపంచాన్ని కోవిడ్ భయపెడుతున్న సమయంలో ఇక్కడి నుంచే వ్యాక్సిన్లు తయారు చేశాం. ప్రపంచ దేశాలకు సరఫరా చేయగలిగాం..' అని సీఎం అన్నారు. శామీర్‌పేట జీనోమ్‌వ్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఐకోర్ బయోలాజిక్స్ పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. మంగళవారం ఐకార్ బయోలజిక్స్ కొత్త యూనిట్ కు సిఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలోనే 33 శాతం వ్యాక్సిన్స్ , బల్క్ డ్రగ్స్‌లో 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నాయని నొక్కిచెప్పారు. కోవిడ్ సమయంలో జీనోమ్ వ్యాలీ నుంచే ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్‌ను ఎగుమతి చేసిన ఘనత ఇక్కడి పారిశ్రామికవేత్తలదని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక విధానాన్ని



ముందుకు తీసుకెళ్లే విధంగానే ప్రభుత్వాల నిర్ణయాలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం మరింత సరళమైన విధానాలతో ముందుకెళ్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ డేటా సిటీగా మారనుందని ఉద్ఘాటించారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 3లక్షల 28 వేల కోట్లు పెట్టుబడులు సాధించామని స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలతో పోటీ పడాలని, అధునాతన విధానాలను తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే పదేళ్లలో తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని నొక్కిచెప్పారు. ఇందుకు జీనోమ్ వ్యాలీ పారిశ్రామికవేత్తల సహకారం ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. జీనోమ్‌వ్యాలీ ఆసియా ఖండంలోనే ప్రత్యేకమైందిగా గుర్తింపు పొందిదన్నారు. జీవ శాస్త్రాల అభివృద్ధికి అవసరమైన ఎకో సిస్టమ్ హైదరాబాద్‌లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.



## మార్కెట్ అభివృద్ధే ప్రభుత్వం లక్ష్యం

3

- మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్



## దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

2

- అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్



## సమస్యల పరిష్కారంలో సర్కారు విఫలం

3

- సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

# నవ్వు ఆరోగ్యానికి దివ్య ఔషధం



**జనగామ, మన చౌరాస్తా :** మానవులు సహజసిద్దంగా నవ్వే ప్రక్రియ ఆరోగ్యానికి దివ్య ఔషదంగా పని చేస్తుందని జనగామ కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు జి.కృష్ణ అన్నారు. మంగళవారం జనగామ గణేష్ వాడలో జరిగిన "హాస్యపు జల్లులు కవులు కళాకారుల పాత్ర " అనే అంశంపై ఇష్టా గోష్టి నిర్వహించారు. కవి పొట్టబత్తిని భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కృష్ణ మాట్లాడుతూ దైనందిన జీవితంలో ఉరుకుల పరుగుల జీవన పయనంలో ప్రజలు ఆరోగ్యంపై దృష్టి పెట్టలేకపోతున్నారని ఆయన అన్నారు. మానసిక ఉల్లాసానికి,ఉత్సాహానికి నవ్వు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సామాజిక చైతన్యానికి సాహిత్యాన్ని సృజిస్తున్న కవులు హాస్యాన్ని పండించే కడుపుబ్బ నవ్వించే హాస్యంపై కవితలు, పాటలు రాయాలని కోరారు. ఈ సందర్భంగా సభలో పాల్గొన్న కవులు హాస్యఛలోక్తులు విసిరి నవ్వుల హరివిల్లుగా వేదికను మార్చారు.ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక లగిశెట్టి ప్రభాకర్, కవి హృదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరాచారి, అభినందన కల్చరల్ సొసైటీ అయిలా సోమనర్సింహచారి, జె ఎస్ కె మ్యూజికల్ రికార్డింగ్ స్టూడియో చిలుమోజు సాయికిరణ్, తెలంగాణ గౌడ రచయితల సంఘం గడ్డం మనోజ్ కుమార్, వర్కింగ్ కమిటీ మెంబర్స్ డాక్టర్ వేముల సదానందం, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రంగరాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్



**జనగామ, మన చౌరాస్తా :** రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సీసీఎల్ఏ కమిషన్ లోకేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం ఆయన హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన క్షేత్రస్థాయి విచారణ త్వరగా పూర్తి చేయాలన్నారు. సరిపడు సిబ్బందిని నియమించుకొని యుద్ధ ప్రాతిపదికన దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. సాధ్యమైనంత వరకు అన్ని దరఖాస్తులను పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు. అలాగే దరఖాస్తుదారులకు సరైన సమాచారం అందించాలన్నారు. అనంతరం స్పెషల్ డిప్యుటీ కలెక్టర్లతో అన్ని మండలాల తహసీల్దార్లతో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ గూగుల్ మీటింగ్ ద్వారా మాట్లాడారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణీత గడువులో దరఖాస్తు ల పరిష్కారం పూర్తి కావాలన్నారు. వీసీ అనంతరం అదనపు కలెక్టర్ బచ్చన్నపేట తహసీల్దార్ కార్యాలయన్ని సందర్శించి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను ఇప్పటి వరకు ఎన్ని పరిష్కరించారు.. ఏ విధంగా పరిశీలిస్తున్నారు.. తదితర అంశాలను తహసీల్దార్‌ను అడిగి తెలుసుకొని తగు సూచనలను చేశారు. వీసీలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, కలెక్టరెట్ ఏవో శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# శాకంబరిగా బాలాజీ నగర్ రేణుక ఎల్లమ్మ తల్లి

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణం మూడో వార్డు పరిధిలో ఉన్న బాలాజీ నగర్ శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం ఆషాడమాసం పురస్కరించుకుని ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు శాకంబరి అలంకరణలతో భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో అమ్మవారిని అలంకరించారు. కాలనీలోని మహిళా భక్తులు బోనాలతో ర్యాలీగా ఆలయానికి చేరుకొని ప్రదక్షిణలు చేశారు. అమ్మవారికి జలకడవడలతో కలశాలతో అభిషేకాలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, అందరు పిల్లాపాపలతో చల్లగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమాన్ని ఆలయ పూజారి మారుపాక శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాలనీ పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# మార్కెట్ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్



**జనగామ, మన చౌరాస్తా :**

రైతులకు నిరంతరం సేవ చేయడం మా ప్రధాన లక్ష్యంగా.. జనగామ మార్కెట్ అభివృద్ధే ధ్యేయంగా తాము పనిచేస్తున్నామని జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. మంగలశారం జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఏడు ఎజెండా అంశాలపై చర్చించారు. నూతన కార్యాలయ భవనంలో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టడం, కొత్త కవర్షెడ్ నిర్మాణం యొక్క మిగిలిన నిర్మాణం చేపట్టడం, మార్కెట్ యార్డులో నూతన మరుగుదొడ్ల నిర్మాణం, కొత్త కార్యాలయం చుట్టూ సీసీ నిర్మాణం, మార్కెట్ యార్డ్ లో రోడ్ల నిర్మాణం, యార్డులో మురికి కాలువల మరమ్మతులు, యార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటుపై చర్చించారు. అనంతరం నూతన కార్యదర్శి జీవన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు (శివ ), ఏఎంసీ డైరెక్టర్లు బుట్ రెడ్డి శ్రీలత రెడ్డి, నామాల శ్రీనివాస్, బానోత్ బన్సీ నాయక్, బొట్ల నర్సింగరావు, నీలం మోహన్, నాగబండి రవీందర్, తోటకూరి రమేష్ యాదవ్, శీలం కొండల్ రెడ్డి, వనపర్తి శ్రీనివాస్, బంద కుమారి, ఎండి బాష్మియా, వర్ష సిద్దేశ్, మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బీసీల చైతన్యమే లక్ష్యంగా మన ఆలోచన సాధన సమితి

**జనగామ, మన చౌరాస్తా :** బీసీల చైతన్యమే లక్ష్యంగా మన ఆలోచన సాధన సమితి ఆవిర్భవించిందని సమితి రాష్ట్ర వ్యవస్థాపకుడు కటకం నర్సింగ్ రావు అన్నారు. మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలోని గీతా నగర్ లోని ఓం సాయి ఫంక్షన్ హాల్ లో సన్నాహక సమావేశం నిర్వహించారు. సమితి రాష్ట్ర కార్యదర్శి పన్నీరు సత్యనారాయణ అద్యక్షత వహించారు. ఈ సందర్భంగా నర్సింగ్ రావు మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా పని చేస్తూ బీసీల గుండెల్లో భావజాల వ్యాప్తి కోసం ఊరూరా ఇంటింటికి వెళ్లి ప్రతి బీసీని కలుస్తామన్నారు. గ్రామస్థాయి నుంచి బీసీ ఉద్యమం నిర్మిస్తామని, ఇందులో భాగంగా ఆగస్టు 3న రాష్ట్రవ్యాప్తంగా జండా ఆవిష్కరణ కార్యక్రమం చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర నాయకులు గుణిగంటి చంద్రశేఖర్, ఆవుల వెంకట్ యాదవ్, చుంచు శ్రీనివాస్, బ్రహ్మం రజక, రామమూర్తి, ప్రకాష్, జిల్లా నాయకులు కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి, జి.కృష్ణ, మంగళంపల్లి రాజు, ఆలేటి లింగం, గుణిగంటి రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వైశ్య రాజకీయ రణభేరిని విజయవంతం చేయాలి

**నల్లగొండ, మన చౌరాస్తా :** ఆగస్టు 3న హైదరాబాద్లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహించే వైశ్య రాజకీయ రణ బేరిసభను విజయవంతం చేయాలని వైశ్య వికాస వేదిక ఫౌండర్ చైర్మన్ కాచం సత్యనారాయణ కోరారు. మంగళవారం జిల్లా ఆర్యవైశ్య సంఘం భవనంలో రణభేరి కి సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ వైశ్య రాజకీయాలను బేరి సభ వైశ్యుల ఆత్మగౌరవం కోసం వారి హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్నామన్నారు. ఆగస్టు 3న తెలంగాణ జిల్లాలోని అన్ని మండలాల నుంచి వేలాదిగా ఆర్యవైశ్యులు తరలివచ్చి సభను విజయవంతం చేసి తమ సత్తా ఏంటో చూపించాలని కోరారు. ఒకప్పుడు వైశ్యుడు అని గర్వంగా చెప్పుకునే వారమని, ఇప్పుడు వైశ్యుడు అంటేనే చిన్న చూపు చూస్తున్నారని తమ ఆత్మగౌరవం కాపాడుకోవడం కోసం వైశ్యులు ముందుకు రావాలన్నారు. వైశ్యుల జనాభా ప్రాతిపదికన అన్ని రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలలో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు . ఈడబ్ల్యూఎస్ వర్గీకరణ చేయాలని, వైశ్య కమిషన్ స్థాపించాలని, కులగనన నివేదికలోని అగ్రవర్ణాల వివరాలు కులాల వారిగా ప్రకటించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే నామినేటెడ్ పదవులు వైశ్యులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. వైశ్యులకు ఇరవై ఐదు శాతం సీట్లు కేటాయించాలని, విదేశీ విద్యా సహాయ నిధి ఏర్పాటు చేసి వైశ్య విద్యార్థులకు తోడ్పాటు అందించాలని వైశ్య బంధును ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వైశ్యరాజకీయ రణభేరి సభలో పాల్గొని తమ అభిప్రాయాలను వెలిబుచ్చాలని కోరారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యధర్శి లక్ష్మిశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అథిదిగా వైశ్యవికాస వేదిక చైర్మన్ కాచం సత్యనారాయణ, గౌ.సలహదారులు కోటగిరి దైవాధీనం, బుక్కా ఈశ్వరయ్య, జిల్లా మహిళ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్యలక్ష్మి, అదనపు ప్రధాన కార్యదర్శి నాళ్ళ వెంకటేశ్వర్లు, యామమురళి పట్టణ అధ్యక్షులు రేపాల బద్రాద్రిరాములు, ఓరుగంటిపరమేశ, నల్లగొండ శ్రీనివాస్, వీరెల్లి సతీష్, గుర్రంపాడ్, కనగల్ మండలాల అధ్యక్షులు చాణిక్య, కొత్తమాసు ప్రభాకర్, ఉప్పల కోటయ్య, బికుమల్ల రవీందర్, జానయ్య, కాసం శేఖర్, సోమ చంద్రశేఖర్, కాసం శోభారాణి, తల్లం గిరి తదితరులు పాల్గొన్నారు.




మన చౌరాస్తా 3

15.07.2025 బుధవారం

Mana Chourasta


# సమస్యలు పరిష్కరించడంలో సర్కారు విఫలం

## సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి




**జనగామ, మన చౌరాస్తా :** ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. మంగళవారం రోజున రెండవ రోజు జరిగిన పార్టీ సభ్యుల శిక్షణ తరగతులకు పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా కనకారెడ్డి పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం ప్రజలను ఆదుకోవడంలో ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం అమలు చేసేదానిలో విఫలమైన ఫలితంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా నిత్యవసర వస్తువుల ధరలు పెంచి ప్రజలపై భారాలు వేసి ఉపాధి లేకుండా కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూర్చే విధంగా విధానాలు అవలంబిస్తూ కార్మికులకు కష్టజీవులకు ఉపాధి లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ధరలు పెంచడంతో పాటు నిరుద్యోగం పెంచి పోషిస్తూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ చేస్తూ దళితులు, ఆదివాసులు, మహిళలు కార్మిక వర్గంపై దాడి చేస్తూ హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. ఆపరేషన్ కగారు పేరుతో అమాయక గిరిజనులను చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సీసాలో పాత సారాలాగా పరిపాలన కొనసాగిస్తుందని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని పట్టించుకోవడం లేదని, వెనకబడ్డ ప్రాంతాల్లో ప్రాజెక్టులు పూర్తి చేసేదాని కోసం కృషి చేయడం లేదని, విద్యా వైద్య రంగా సమస్యలు పరిష్కారం చేయడం లేదని, ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ కార్యకర్తలకే ఇచ్చుకుంటున్నారని ఆరోపించారు. ముఖ్యంగా జనగామ మున్సిపాలిటీలో సమగ్రంగా అభివృద్ధి చేసేదాంట్లో అధికార పార్టీ పాలక యంత్రాంగం విఫలమైన కారణంగా జనగామ పట్టణంలో అనేక సమస్యలు పేరుకుపోయాయన్నారు. స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్న పింకేష్ కుమార్ కుర్చీని వదిలి వార్డులలో పర్యటించాలని కోరారు. అన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు భూక్య చందు నాయక్, ఎండి అజారుద్దీన్, పుతుకనూరి ఉపేందర్, పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకటమల్లయ్య, కళ్యాణం లింగం, పల్లెల లలిత, పందిళ్ళ కళ్యాణి, బొట్ల శ్రావణ్, బూడిది ప్రశాంత్, పాముకుంట్ల చందు, శాఖ కార్యదర్శిలు ముష్పట్ల జయ, ఎండి గౌసియా, ఎర్ర రజిత, కొన్ని శాంత, తేరాల అందాలు, అబ్రహాం లింకన్, తిమోతి, అంజమ్మ, గుండె మల్లేష్, రాగల అంజయ్య, వెంకటేష్, మాదాసి సుధాకర్, ఉపేందర్, బాలస్వామి, బండ రమాదేవి, సమ్మక్క, సుగుణ, స్వప్న, సునీత, మానస, పారిజాత, కంతి అంజయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# 18, 19న తహసీల్ ఎదుట ఆందోళన

**జనగామ, మన చౌరాస్తా :** గోదావరి జలాలను లిఫ్టింగ్ చేసి దేవాదుల ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని 9 రిజర్వాయర్లు 723 చెరువులు కుంటలు నింపి జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు ఈ నెల18, 19వ తేదీల్లో జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిర్వహించే ఆందోళనలను జయప్రదం చేయాలని జనగామలోని నెహ్రూ పార్క్ సెంటర్ వద్ద పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా



చందు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 9 రిజర్వాయర్లు 723 చెరువులు గొలుసుకట్టు కుంటలను ఉవ్వెత్తున ప్రవహిస్తూ సముద్రంలో కలుస్తున్న గోదావరి జలాలను దేవాదుల ప్రాజెక్టు ద్వారా లిఫ్టింగ్ చేసి జనగామ జిల్లాలోని చెరువులు కుంటలు నింపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి అజ్మీర సురేష్ నాయక్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంగ వీరయ్య, జిల్లా కమిటీ సభ్యులు గోడ రాములు, సీనియర్ నాయకులు కర్ల నర్సిరెడ్డి, లక్కాకుల నరసయ్య, సందేపల్లి కిష్టయ్య, రమేష్, సందుపల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీఎం పీపీ యూనిగ్‌ను తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో



**వరంగల్, మన చౌరాస్తా :** వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ ఆర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ పీపీ యూనిట్‌ను వరంగల్ డీఎంహెబ్‌వో డాక్టర్ బి.సాంబశివరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా పట్టణంలో పర్యటించినప్పుడు పరిసర ప్రాంతాలను పరిశీలించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవగాహన కల్పించాలి, వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. జ్వరాల పట్ల ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం పీపీ యూనిట్ వైద్యాధికారి డాక్టర్.ఏం.యశస్విని, సూపర్‌వైజర్ నర్మద, రామ రాజేష్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.




# హైదరాబాద్ వెళ్లిన బీఆర్ఎస్ నేతలు

**జనగామ, మన చౌరాస్తా :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసరం మంగళవారం హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద చేపట్టనున్న ధర్నా జనగామ నుంచి నాయకులు పెద్ద ఎత్తు వెళ్లారు. జనగామ బీఆర్ఎస్ పార్టీ బీసీ నాయకులు, మాజీ కౌన్సిలర్ జుకంటి శ్రీశైలం, నీల యాదగిరి, మామిడాల రాజు, బీఆర్ఎస్ పట్టణ యూత్ ప్రెసిడెంట్ ఉల్లెంగుల సందీప్, యూత్ ప్రధాన కార్యదర్శి జాయ శ్రీశైలం, దండు ఉపేందర్, తరిగొప్పల మండలనాయకులు మాజీ ఎంపీటీసీ చిరువేరు, లింగం, తాళ్లపల్లి రాజేశ్వర్ తదితరులు వెళ్లిన వారిలో ఉన్నారు.

# కష్టసుఖాల్లో తోడుంటాం..



**బచ్చనపేట, మన చౌరాస్తా :** మండలంలోని కొన్నే గ్రామ జెడ్పీఎస్ఎస్ 2000-2001 బ్యాచ్ కి చెందిన తమ చిన్ననాటి మిత్రుడు కుందరపు శ్రీకాంత్ అనారోగ్యంతో మృతి చెందగా ఆయన ఇద్దరు పిల్లల చదువులకు మిత్రులు రూ.55 వేల ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. అనంతరం వారు మాట్లాడుతూ వారి చిన్ననాటి మిత్రుడు శ్రీకాంత్ కుటుంబానికి కష్టసుఖాల్లో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో 2001 బ్యాచ్ విదార్థులు కె.రాజు, జి.చంద్రమౌళి, వి.నరసింహరెడ్డి, బాలకృష్ణ, పి.బాలు, ఎం.శ్రీను, మల్లేష్ పాల్గొన్నారు.

# రామాయణ బడ్జెట్ నాలువేల కోట్లు

**సంచలన వివరాలు వెల్లడిరచిన నిర్మాత**

బాలీవుడ్ డైరెక్టర్ నితీశ్ తివారీ రామాయణాన్ని మరోసారి ప్రేక్షకుల ముందుకుతీసుకురానున్న విషయం తెలిసిందే. 'రామాయణ' పేరుతో ప్రతిష్ఠాత్మకంగా ఇది రూపొందుతోంది. తాజాగా దీని బడ్జెట్‌ను నిర్మాత నమిత్ మల్హోత్రా ఓ ఇంటర్వ్యూలో వెల్లడిరచారు. ఏకంగా రూ.4000 కోట్లతో దీన్ని నిర్మించనున్నట్లు చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రస్తుతం ఆయన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. ఇప్పటివరకూ ఇంత భారీ బడ్జెట్‌తో భారతీయ సినిమాలు తెరకెక్కలేదన్న నమిత్ 'రామాయణ' చరిత్ర సృష్టించడానికి సిద్ధంగా ఉందన్నారు. మేం ఈ సినిమా కోసం నిధులు సమకూర్చుకుంటున్నాం. ఎవరి దగ్గరా డబ్బులు తీసుకోవాలని అనుకోవడం లేదు. ఏడు సంవత్సరాల క్రితమే మేం దీని పనులు ప్రారంభించాం. కొవిడ్ తర్వాత దీన్ని ప్రారంభించినప్పుడు ప్రజలు నన్ను పిచ్చివాడిని అనుకున్నారు. ఏ భారతీయ సినిమా కూడా 'రామాయణ' దరిదాపుల్లోకి రాలేదు. రెండు భాగాలు రానున్న ఈ చిత్రాన్ని సుమారు రూ.4000 కోట్లతో రూపొందించనున్నాం. ప్రపంచమంతా ఈ ఇతిహాసాన్ని చూడాలన్న లక్ష్యంతోనే దీన్ని భారీ స్థాయిలో రూపొందిస్తున్నాం. హాలీవుడ్ చిత్రాలకు అయ్యే ఖర్చు కంటే ఇది తక్కువే అని నేను భావిస్తున్నాను. తరాలు మారినా, యుగాలు మారినా రామాయణం ఎప్పటికీ గొప్ప ఇతిహాసమే అని నిర్మాత తెలిపారు. భారతీయ సినిమాపై ప్రపంచం చిన్నచూపు చూసినప్పుడు తాను నిరాశకు గురవుతానన్నారు నమిత్ మల్హోత్రా. 'రామాయణ' ప్రాజెక్ట్‌తో ప్రపంచమంతా భారత్ వైపు చూస్తుందన్నారు. నితేశ్ తివారీ దర్శకత్వంలో రానున్న ఈ సినిమా బడ్జెట్‌పై ఎన్నో ఊహాగానాలు వచ్చాయి. రూ.835 కోట్లతో రానుందని టాక్ వినిపించింది. తర్వాత రూ.1600 కోట్లని.. మొదటిభాగం రూ.900 కోట్లతో రానుందని.. రెండోది రూ.700 కోట్లని కథనాలు వెలువడ్డాయి. ఇప్పుడు వాటన్నిటికీ చెక్ పెడుతూ నిర్మాతే అధికారికంగా దీని బడ్జెట్‌ను రివీల్ చేయడం వైరల్‌గా మారింది. ఇక ఇందులో ఈ చిత్రంలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి , రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మొదటి పార్ట్ 2026 దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్న విషయం తెలిసిందే.









## జానకి వర్సెస్ కేరళ పేరు మార్పు

మలయాళంలో అనుపమ పరమేశ్వరన్, సురేష్ గోపి ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన కోర్ట్‌రూమ్ డ్రామా చిత్రం జానకి వర్సెస్ కేరళ టైటిల్ చుట్టూ నెలకొన్న వివాదం చివరకు ముగిసింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ సూచనలతో మేకర్స్ -టైటిల్ మార్చేందుకు అంగీకరించారు. 'జానకి వర్సెస్ కేరళ' అనే టైటిల్ రాష్ట్రాన్ని లక్ష్యం చేస్తుందని కొంతమంది అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో టైటిల్ మార్పును సూచించగా, దాన్ని నిర్మాతలు ఆమోదించారు. దీంతో సినిమా కొత్త టైటిల్‌గా 'జానకి వి స్టేట్ ఆఫ్ కేరళ' ను ఫిక్స్ చేశారు. ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ట్రైలర్ ఇటీవల విడుదలైంది. ఇందులో కథానాయిక జానకి విద్యాదరన్ (అనుపమ పరమేశ్వరన్) పై జరిగే లైంగిక దాడి, ఆ తర్వాత ఆమె న్యాయానికి కోసం చేసే పోరాటం ప్రధాన ఇతివృత్తంగా కనిపిస్తుంది. ఇది సమాజంలో మహిళల ఎదుర్కొంటున్న సమస్యలను హైలైట్ చేస్తూ, చట్ట వ్యవస్థపైనా ఓ బలమైన సందేశం ఇస్తుందని అర్థమవుతోంది. ఈ చిత్రంలో దివ్య పిళ్లై, శృతి రామచంద్రన్, అస్కర్ అలీ, మాధవ్ సురేష్ గోపి, బైజు సంతోష్ తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. కాస్మోస్ ఎంటర్-టైన్‌మెంట్స్ పతాకంపై జె. ఫణీంద్ర కుమార్ ఈ చిత్రాన్ని నిర్మించారు. త్వరలో సినిమా విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనున్నారు.



## హరిహరవీరమల్లు పార్ 2 మరింత పవర్‌ఫుల్

- **ప్రమోషన్లలో పాల్గొంటున్న నిధి అగర్వాల్**

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, నిధి అగర్వాల్ హీరోయిన్‌గా రూపొందిన చారిత్రక నేపథ్యం ఉన్న చిత్రం 'హరి హర వీరమల్లు' జులై 24న గ్రాండ్ రిలీజ్ కానుంది. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో పవన్ అంత యాక్టివ్‌గా పాల్గొనడం లేదు. దర్శకుడు క్రిష్ మిడ్‌స్టేజ్‌లో ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్న నేపథ్యంలో ఆయన కూడా ప్రమోషన్ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. జ్యోతికృష్ణ ప్రస్తుతం ప్రమోషన్స్‌లో యాక్టివ్‌గా ఉన్నప్పటికీ తెలుగు ప్రేక్షకుల్లో ఆయనకు గుర్తింపు తక్కువగా ఉండడంతో పెద్దగా బజ్ కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో మొత్తం ప్రమోషన్ బరువు బాధ్యతలు నిధి అగర్వాల్ భుజాలపై పడిరది. పంచమి పాత్రలో మెప్పిస్తున్న నిధి, గత రెండు మూడు సంవత్సరాలుగా ఈ సినిమాపై భారీ నమ్మకంతో ఎదురుచూస్తోంది. ఈ సినిమాతో ఆమె రేంజ్ మారుతుందని ఫ్యాన్స్ కూడా భావిస్తున్నారు. ఇక సినిమాకి సంబంధించిన ప్రతి ప్రమోషన్ కార్యక్రమంలో నిధి యాక్టివ్‌గా పాల్గొంటుంది. తాజాగా ఓ మీడియా ఇంటర్వ్యూలో పాల్గొన్న నిధి అగర్వాల్ 'హరి హర వీరమల్లు'తో పాటు పార్ట్ 2 గురించి కూడా కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడిరచింది. మొదట సినిమాను ఒకే పార్ట్‌గా రూపొందించాలనుకున్నప్పటికీ, కథ విస్తృతంగా ఉండటంతో రెండు భాగాలుగా చేయాలని నిర్ణయించారని తెలిపింది. ఇప్పటికే పార్ట్ 2కి సంబంధించిన 20 నిమిషాల సీన్స్ షూట్ పూర్తయ్యాయని చెప్పి అభిమానులని ఆనందింపజేసింది. నిధి చెప్పిన ప్రకారం, వీరమల్లు పార్ట్ 2లో కూడా ఆమె కీలక పాత్రలో కనిపించనుంది. అలాగే, రెండో భాగం మరింత పవర్‌ఫుల్‌గా ఉంటుందని తెలియజేసింది. అయితే షూటింగ్ మిగతా భాగం ఎప్పుడవుతుందనేది మాత్రం ఇంకా స్పష్టత లేదు. పవన్ రాజకీయాల్లో బిజీగా ఉన్న నేపథ్యంలో పార్ట్ 1 హిట్ అయితేనే పార్ట్ 2పై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.ఏఎం రత్నం నిర్మాణంలో, క్రిష్ మరియు జ్యోతి కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి.